


2లో




# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

శుక్రవారం 13-2-2026 | పేజీలు : 10

## మెదక్ బల్దియాపై

2లో

# జెండా ఎవరిదీ....?




కౌంటింగ్ తో నేడే తేలనున్న భవితవ్యం

---

మున్సిపల్ కైవసం కాంగ్రెస్సా.. బిఆర్ ఎస్సా...?

---

గెలిచి నిలిచేది ఎవరు...? అభ్యర్థులలో ఉత్కంట...

---

19 వార్డులతో ఖిల్లా పై హస్తం జెండా.....కాంగ్రెస్ ధిమా...

---

16 వార్డులో గెలిచి బీజేపీ మద్దత్తు తో
బల్దీయాపై గులాబీ జెండా.... బి ఆర్ ఎస్ విశ్వాసం

---

క్యాంపు రాజకీయాలకు "శివయ్య" బ్రేక్.........

---

మునిసిపల్ ఎన్నికల క్యాంపు రాజకీయాలు కొనసాగేనా..? తమ పార్టీ అభ్యర్థులను కాపాడుకునేందుకు నాయకులకు ఇబ్బందికరంగా మారిందా..? క్యాంప్ రాజకీయాలకు ఆటంకం

---

మహా శివరాత్రి ఎఫెక్ట్.. ఉపవాస దీక్షకు ఇబ్బంది...

---



3లో

## గూడూరు శ్రీగురుపీఠంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

గురువులకు ప్రత్యేక పీఠం ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో గూడూరు గ్రామంలో శ్రీగురుపీఠాన్ని స్థాపించామని శ్రీగురుపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు, హైకోర్టు చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ తెలిపారు.గురువారం సందర్భంగా గూడూరు శ్రీగురుపీఠంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా షిరిడి సాయిబాబా అభిషేకం,విష్ణు సహస్రనామ పారాయణంతో అభిషేకం, అష్టోత్తర అర్చనలు శ్రీగురుపీఠం ప్రధాన అర్చకులు శక్తి తివారి,ఆశిష్ తివారి ఆధ్వర్యంలో నిర్వహించారు. షోడశోపచార పూజా కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు,దాతల పేర్లు గోత్రనామాలతో సంకల్పం చేసి పూజలు చేశారు.అలాగే శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతీ గురుపరంపర దత్తావతారుల దేవాలయంలో కూడా ట్రస్ట్ సభ్యులు,దాతలు తమ గోత్రనామాలతో సంకల్పం చేసి షోడశోపచార పూజలు నిర్వహించి, హారతి సమర్పించారు.



## లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా రాస్తారోకో

### కౌడిపల్లిలో కార్మిక సంఘాల సమ్మె విజయవంతం

కౌడిపల్లి, ప్రజా జ్యోతి ఫిబ్రవరి 12 కేంద్ర కార్మిక సంఘాలు, రైతు--వ్యవసాయ కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు గురువారం మండల కేంద్రంలో సమ్మె నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద సభ నిర్వహించిన అనంతరం మహా ర్యాలీగా బయలుదేరి ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి కే. నర్సమ్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కోడ్లు కార్మిక వ్యతిరేకమని ఆరోపించారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను దెబ్బతీసే విధంగా విధానాలు అమలు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ, బ్యాంకుల విలీనాలు చేపడుతూ, ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ పెట్టుబడులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు.

2లో



## ఎస్ జిటీయూ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ

జహీరాబాద్, ఫిబ్రవరి 12( ప్రజా జ్యోతి న్యూస్ )గురువారంఎస్ జి టీ యూ సంగారెడ్డి జిల్లా క్యాలెండర్ ను జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా కలెక్టరేట్ కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అధికారులు డీసీఇబి కార్యదర్శి లింబాజి మరియు జిల్లా సైన్స్ కేంద్రం అధికారి సిద్ధా రెడ్డి, జహీరాబాద్ మండల విద్యాధికారి మానయ్య గార్లు మరియు ఎస్ జి టీ యూ జిల్లా అధ్యక్షులు ఆకుల ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల కిష్టయ్య, రాష్ట్ర కార్యదర్శి అమృత్ ,జిల్లా మహిళా అధ్యక్షురాలు అరికెల నళిని, జిల్లా నాయకులు వసంత్, ఎండీ యూసుఫ్, శివ కుమార్, నారాయణ, స్వర్ణలత, మహేశ్వరి, గురునాథ్, నారాయణ, వివిధ మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు శివ శేఖర్, ఎండీ షకీల్, సుకుమార్ , విశ్వనాథ్ , దయాకర్ , రాజేంద్ర ప్రసాద్ , కాశీనాథ్ , పాండు, విజయ్, ప్రశాంత్ ,రాధే శ్యామ్, తదితరులు పాల్గొన్నారు..

## నేడుప్రభుత్వ జూనియర్ కళాశాలలో మున్సిపల్ ఓట్ల లెక్కింపు

**ఎన్నికల పత్రిక అధికారి మున్సిపల్ కమిషనర్ శివాజీ.**

సదాశివపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 12. మున్సిపల్ ఎన్నికల ఫలితాలను శుక్రవారం నాడు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో కౌంటింగ్ కు సర్వం సిద్ధం చేయడం జరిగిందని ఎన్నికల ప్రత్యేక అధికారి మున్సిపల్ కమిషనర్ శివాజీ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని సంబంధిత అధికారులు గురువారం నాడు సాయంత్రం కౌంటింగ్ కేంద్రానికి హాజరు కావడం జరిగిందని శుక్రవారం ఉదయం 26 వార్డుల గాను ఎనిమిది గంటల నుండి ముందుగా పోస్టల్ బ్యాలెట్ ను లెక్కింపు చేపడతారని అనంతరం ఓట్ల లెక్కింపు ప్రారంభించి మధ్యాహ్నం వరకు పూర్తి ఫలితాలను వెలువడుతాయని ఎన్నికల అధికారులు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ సిఐ వెంకటేష్ భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్నికల కౌంటింగ్ కేంద్రం,కౌంటింగ్ కేంద్రంలో సిద్ధం చేస్తున్న అధికారులు, కేంద్రంలో వెళ్లేందుకు ఎలక్షన్ పాసులను తీసుకోవడానికి వచ్చిన ఆయా పార్టీ అభ్యర్థులు. 4ఎన్నికల కౌంటింగ్ లెక్కింపు గది..



# మెదక్ బల్దియాపై జెండా ఎవరిదీ....?

మెదక్ (ప్రతినిధి) ప్రజాజ్యోతి: ఫిబ్రవరి 12: మున్సిపల్ ఎన్నికలు మెదక్ లో హోరాహోరీగా సాగాయి. పట్టణంలో 32 వార్డులుం డగా 31 వ వార్డు ఏకగ్రీవం అయింది. కాగా 31 వార్డులకు గాను 157 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. అన్ని వార్డుల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలకు చెందిన అభ్యర్థులతో పాటు పలు చోట్ల స్వతంత్ర అభ్య ర్థులు ఉన్నారు. కాగా ఎక్కువ చోట్ల త్రిముఖ పోటీ ఉండగా, పలు చోట్ల ద్విముఖ పోటీ నెలకొంది. స్వతంత్ర అభ్యర్థులు ఏ పార్టీ అభ్యర్థులకు నష్టం కల్గిస్తారనే చర్చలు పోలింగ్ పూర్వగానే మొదల య్యాయి. కాగా గతంలో చైర్మన్ పదవి బీఆర్ఎస్ దక్కించుకోగా, మళ్లీ ఈసారి దక్కించుకోవాలని ముమ్మరంగా ప్రచారం చేసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నందున ఆ పార్టీ నాయకులు సైతం పీఠం కోసం ప్రయత్నాలు చేశారు. కాగా గతంలో బీజేపీకి : రెండు స్థానాలు దక్కగా ఈసారి ఎలాగైనా మూడు లేదా నాలుగు స్థానాలు కైవసం చేసుకొని వైస్ చైర్మన్ గిరిని దక్కించుకోవాలని గట్టిగానే పోరాడింది. అందులో భాగంగా మున్సిపల్ ఎన్నిక లను అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఆయా పార్టీల ముఖ్య నాయకులు ప్రచారం చేసి చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవాలని ముమ్మర ప్రయ త్నాలు చేశారు. కాగా అన్ని పార్టీల అభ్యర్థులు ఓట ర్లను ప్రలోభపెట్టేందుకు అనేక రకాల హామీలు, తాయిలాలు ఇచ్చారు. కాగా పలు చోట్ల ఆయా పా ర్టీల మధ్య గట్టి పోటీ నెలకొనడంతో ఎవరు గెలు స్తారో ఖచ్చితంగా చెప్పలేని పరిస్థితులు న్నాయి. ఏ పార్టీకి ఎన్ని కౌన్సిలర్ స్థానాలు దక్కుతాయనే విషయంపై అన్ని పార్టీల్లో సందిగ్ధం నెలకొంది. మెదక్ మున్సిపాలిటీలో 32 వార్డులకు 1 ఏకగ్రీవం కాగా 31 వార్డులకు అధికార ప్రతి పక్ష పార్టీల మధ్య రసవత్తరమైన పోటీ జరిగింది. అధికార పక్షమైన స్థానిక ఎమ్మెల్యే రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత్ రావు ఎలాగైనా మెదక్ ఖిల్లా పై రామాయంపేట లలో హస్తం జెండా ఎగురవేయాలని తీవ్ర కృషి చేశారు. ప్రతి పక్షమైన మాజీ మంత్రి హరీష్ రావు, బిఆర్ ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, ఎన్నికల ఇంచార్జి మాజి ఎమ్మెల్సి పారుక్ హుస్సేన్ లు ఎలాగైనా మెదక్ బల్దియా పై గులాబీ జెండా ఎగుర వేస్తామని దిమాతొ ఉన్నారు. 32 వార్డులకు గాను 16 వార్డులు బి ఆర్ ఎస్, 3 వార్డులు బీజేపీ లు గెలుచుకొని బీజేపీ మద్దతు తొ బల్దీయా పై ఖచ్చితంగా గులాబీ జండా రెప రెప లాడిస్తామని ఇందుకు గాను గెలిచిన కౌన్సిలర్ లను క్యాంపు కు తరలించేందుకు బిఆర్ ఎస్ సన్నాహాలు చేస్తున్నట్టు సీనియర్ నాయకుల ద్వారా విశ్వసనియ సమాచారం. ఇదిలా ఉంటే ఏకంగా 19 స్థానాలలో కాంగ్రెస్ విజయం సాధించి ఖిల్లా పై హస్తం జెండా ఎగరెస్తామని పూర్తి విశ్వాసంతొ మైనం పల్లి హన్మంత్ రావు ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనా ఈ ఎన్నికలలో ప్రజలు ఎలా తీర్పు ఇస్తారో రిజల్ట్ ఎలా ఉంటుందనే ఓ కింత అధికార ప్రతి పక్ష పార్టీలు అనంతర్మదనం చెందుతున్నాయి. ఎం జరుగ బోతుందో అభ్యర్థుల విజయం పార్టీల భవిష్యత్తు నేడే తెలనుంది. మునిసిపల్ ఎన్నికల క్యాంపు రాజకీయాలు కొనసాగేనా..? తమ పార్టీ అభ్యర్థులను కాపాడుకునేందుకు నాయకులకు ఇబ్బందికరంగా మారిందా..? కౌంటింగ్ అయిన వెంటనే శిబిరాలకు తరలించాలంటే శివయ్య ఆటంకంగా మారాడా అంటే అవుననే సమాధానమే వినిపిస్తోంది. జిల్లా లోని నాలుగు మున్సిపాలిటీలు మెదక్, రామాయంపేట, తుప్రాన్ మరియు నర్సాపూర్ లలో మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ తమ పట్టు నిలుపుకున్న సంగతి తెలిసిందే. కొన్ని చోట్ల అయితే అధికార పార్టీ నాయకులు తమ అభ్యర్థులను పోటీ నుండి తప్పించే అవకాశం ఉందని నామినేషన్ల పర్వం ముగియగానే విత్ డ్రా టైం గడిచే వరకూ క్యాంపులు నిర్వహించారు. పోలింగ్ కు ముందే పోటీ నుండి తమ పార్టీ అభ్యర్థులచే నామినేషన్ల ఉప సంహరణ చేసే అవకాశాలు ఉన్నాయని కొన్ని పార్టీల నాయకులు ఈ ఎత్తులు వేశారు. అయితే పోలింగ్ ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో కౌంటింగ్ పై దృష్టి పెట్టాయి రాజకీయ పార్టీలు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ముగిసిన వెంటనే గెలిచిన అభ్యర్థులను క్యాంపులకు తరలించాలన్న యోచనలో ఆయా రాజకీయ పార్టీల నేతలు ఉన్నారు. ఈ మేరకు అవసరమైన ఏర్పాట్లు చేసే పనిలో కూడా నిమగ్నం అయ్యారు. గెలిచిన వారి వద్ద మొబైల్స్ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వారి కుటుంబ సభ్యులచే తాము ఏర్పాటు చేసిన కమ్యూనికేషన్ వ్యవస్థ ద్వారా మాత్రమే మాట్లాడించాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు క్యాంపులకు సంబంధించిన ఏర్పాట్లు, రూట్ మ్యాప్, వాహనాలను సిద్ధం చేస్తున్నట్టు సమాచారం.

**అదే ఇబ్బంది...**

అయితే క్యాంపు రాజకీయాలకు ఈ సారి శివరాత్రి పర్వదినం ఆటంకంగా మారింది. ఈ నెల 16న మునిసిపల్ ప్రతినిధుల ప్రమాణ స్వీకారం, అనంతరం, ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ల ఎన్నిక ప్రక్రియ కూడా కొనసాగనుంది. 13న కౌంటింగ్ ముగిసిన తరువాత ప్రతినిధులను క్యాంపులకు తరలించాలంటే 15న శివరాత్రి పర్వదినం కావడంతో ఇబ్బందికరంగా మారింది. మహా శివరాత్రి సందర్భంగా చాలా మంది ఉపవాస దీక్షలు చేసి ఆ రాత్రి జాగాహరణ చేస్తుంటారు. తమ ఇండ్లలో శివ నామస్మరణ చేస్తూ సమీపంలోని శివాలయాలకు వెళ్లి దర్శనాలు చేసుకునేందుకు ప్రాధాన్యత ఇస్తుంటారు. 16న ప్రమాణ స్వీకారం అయినందున 15 నాటి శివరాత్రి పర్వదినాన్ని ఆచారం ప్రకారం జరుపుకునే వీలు ఉండదన్న అభిప్రాయాలు వెల్లేందుకు ముందుకు వచ్చే పరిస్థితి లేకుండా పోతోందన్న చర్చ ఆయా రాజకీయ పార్టీల్లో సాగుతోంది. ఈ నేపథ్యంలో తమ పార్టీకి చెందిన కార్పొరేటర్లు, కౌన్సిలర్లను క్యాంపులకు తరలించడం ఎలా.? శివరాత్రి పర్వదినం రోజున కూడా శిబిరాల్లో ఉండే విధంగా వారిని మెప్పించడం ఎలా అన్న తర్జన భర్జనలు సాగుతున్నాయి.

**ప్రత్యామ్నాయం.**

అయితే శివరాత్రి పర్వదినం సందర్భంగా శైవ క్షేత్రాలలో బస ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందన్న విషయంపై కూడా చర్చిస్తున్నట్టు సమాచారం. క్యాంపుల నుండి నేరుగా శైవ ఆలయాలకు తీసుకెళ్లి మరునాటి ఉదయం నేరుగా సంబంధిత మునిసిపల్ కార్యాలయాల వద్దకు చేరే విధంగా రూట్ మ్యాప్ సిద్ధం చేసే పనిలో ఉన్నట్టుగా సమాచారం. అయితే ఇందుకు ప్రజా ప్రతినిధులు సానుకూలంగా స్పందిస్తారా లేదా అన్న మీమాంస కూడా కొనసాగుతోంది. ఏది ఏమైన ఆయా రాజకీయ పార్టీలు ఏర్పాటు చేయనున్న మునిసిపల్ క్యాంపులకు శివరాత్రి పర్వదినం కొత్త చిక్కునే తెచ్చిపెట్టిందనే చెప్పాలి

# లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా రాస్తారోకో

కొడిపల్లి, ప్రజా జ్యోతి ఫిబ్రవరి 12 ఎనిమిది గంటల పనివేళలను పెంచే ప్రయత్నం, కనీస వేతనాలపై స్పష్టత లేకపోవడం, సంఘ హక్కులను పరిమితం చేయడం వంటి చర్యలను ఖండించారు. పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, గ్రాట్యుటీ, పెన్షన్లపై ప్రభావం పడే విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కోట్లాది కార్మికులు సమ్మెలో పాల్గొన్నారని పేర్కొన్నారు. జిల్లాలో పలు పరిశ్రమలు, బ్యాంకులు, వాణిజ్య సంస్థలు మూతపడినట్లు తెలిపారు. సమ్మెలో అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ హమాలీలు తదితరులు పాల్గొన్నారు




## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**హవేలి ఘనపూర్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 12:** మండల పరిధిలోని మద్దుల్వాయిలో గురువారం పాఠశాలలో ఒక్క రోజు విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠాలు చెప్పడం, సందేహాలకు సమాధానాలు ఇవ్వడం ద్వారా ఉపాధ్యాయ వృత్తి యొక్క బాధ్యతలను అర్థం చేసుకున్నారు. స్నేహపూర్వక వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు నాయకత్వ లక్షణాలను కూడా మెరుగుపరిచింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారిగా సాత్విక్,మండల విద్యాధికారిగా త్రిశూల్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా జాశ్వంత్ ప్రధానోపాధ్యాయులుగా హర్షవర్ధన్ ఐదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు బోధన చేశారు. ప్రధానోపాధ్యాయులు రఘు బాబు, ఉపాధ్యాయులు సంతోష్ కుమారి,నర్సింలు పర్యవేక్షించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.

## శ్రీశ్రీశ్రీ శివలాల్ మహారాజ్ 288వ జయంతి వేడుకలకు భారీగా తరలిరావాలని పిలుపు



**శివంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 12:** ఫిబ్రవరి 15వ తేదీన శ్రీశ్రీశ్రీ శివలాల్ మహారాజ్ 288వ జయంతి సందర్భంగా శివ్వంపేట మండలంలోని ప్రతి గిరిజన బంజారా తండాల నుంచి యువకులు, సర్పంచులు,ఉపసర్పంచులు,మహిళలు, సంఘ నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆలయ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ సంఘం నర్సాపూర్ తాలూకా అధ్యక్షులు సూర్యం చౌహాన్,రాజేందర్ నాయక్,హరిజన నాయక్,శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుపతి రాథోడ్,గేమ్సే నాయక్,వినోద్ నాయక్,సర్పంచ్ ఆంజనేయులు,మాజీ సర్పంచ్ విజయ్ నాయక్,విక్కీ తండా సర్పంచ్ దేవుని నాయక్,సీతారాం తండా సర్పంచ్ రాజేందర్,రాంచందర్ నాయక్,విజయ్ సింగ్,రమేష్,జగన్,దసరు నాయక్,సంతోష్ నాయక్ తదితర బంజారా గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## గూడూరు శ్రీగురుపీఠంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 12:ఈ సందర్భంగా ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ షిరిడి సాయిబాబా మధ్యాహ్న హారతి,సాయంత్రం 6 గంటలకు ధూప్ హారతి,రాత్రి 8:30 గంటలకు శేజ్ హారతి నిర్వహిస్తామని తెలిపారు. భక్తులందరూ స్వామివారి కరుణాకటాక్షాలను పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్,ట్రస్ట్ సభ్యులు రాజ్యం బిక్షపతి యాదవ్,హనుమంత్ గుప్త,యాదగిరి యాదవ్,స్వామివారి సేవకులు బల్కంపేట భాస్కర్,కొంతాన్‌పల్లి సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడలను వెంటనే రద్దు చేయాలి

### కనీస వేతనం 26,000 ఇవ్వాలి. ఉపాధి హామీ ని పాత పద్ధతిలోనే కొనసాగించాలి

### 2025 విద్యుత్ సంవరణ చట్టం ఉపసంహరించుకోవాలి.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండలంలో సిఐటియు కార్యాలయం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి గురువారం తహసిల్దార్ కి వినతి పత్రం ఇచ్చారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే రాజయ్య మాట్లాడుతూ విత్తన చట్టం 1965 హరిత విప్లవ విప్లవ కాలంలో వచ్చింది 1966 లో విత్తన దిగుమతి చట్టం వచ్చింది నాటి పరిస్థితి మారి నేడు భారతదేశం ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రము విత్తనాలను 20 దేశాలకు ఎగుమతులు చేస్తున్నది 2004లో రైతు సంఘాల పోరాట ఫలితంగా విత్తన చట్టాన్ని పార్లమెంటులో ప్రవేశపెట్టారు కానీ కార్పొరేట్ శక్తులు చట్టం రాకుండా అడ్డుకున్నాయి ఆ చట్టానికి 2010లో 2018 లోకొన్ని సంవరణలు చేశారు తప్ప ఆమోదించలేదు 2017విత్తన చట్టం రూపొందించి శాసనసభ లో ప్రవేశపెట్టింది అదే రోజు బిజెపి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి లేఖ రాసి చట్టం ఆమోదించకుండా అడ్డుకుంది

కార్పొరేటు శక్తుల మేరకు ఆ చట్టాన్ని ఆమోదించలేదు 2025 నవంబర్లో కొత్త విత్తన చట్టం తెచ్చింది ఆ చట్టం పూర్తిగా కార్పొరేట్ సంస్థల ప్రయోజనం కొరకే రూపొందించారు మేధావులు వ్యవసాయ శాస్త్రవేత్తలు నిపులు ఈ చట్టాన్ని బహిష్కరించండి అలా ని పిలుపునిచ్చారు ఈ చట్టానికి వచ్చిన సవర్ణాలను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించి కార్పొరేట్లకు అనుకూలంగా చట్టాలు చేస్తున్నది ఇప్పటికే టాటా బిర్లా ఐటీసీ లాంటి సంస్థలతో పాటు విదేశీ సంస్థలైన డుబి పెయింట్ కార్గిల్ సిన్ జంట బేయర్ లాంటి సంస్థలు 80 శాతం విత్తన రంగాని తమ ఆధీనంలో పెట్టుకున్నాయి ఈ చట్టంతో మరిన్ని లాభాలు సంపాదిస్తారు రైతులకును ఈ కార్పొరేట్ దోపిడీ నుండి రక్షించడానికి ఆ రైతులు పోరాటం చేయక తప్పదు అన్నారు కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వి బి జి రాంజీ, విద్యుత్, విత్తన చట్టం, లేబర్ కోడ్లను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వచ్చుక, అనేక సంవత్సరాల పాటు పోరాటం చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లు గా విభజించిందన్నారు. పేదల రైతుల ఉపాధి కూలీల పొట్ట కొడుతుంది. మోడీ ప్రభుత్వం ఒకపక్క ప్రజా సంక్షేమం అంటూ మరోపక్క కార్పొరేట్ శక్తులకు వేల కోట్ల రూపాయలు కట్టబెడుతున్నారు. 2005 విద్యుత్ సవరణ బిల్లు, విత్తన బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

అంగన్వాడి యూనియన్ జిల్లా కోశాధికారి ఏసు మాణి మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులు మరియు స్కీం కార్మికులతో సహా కార్మికులందరికీ జాతీయస్థాయిలో కనీస వేతనం నెలకు 26,000 ఇవ్వాలని జీవో చెబుతున్న ప్రక్కన బెట్టి కార్మికులకు అడపదడప జీతాలు ఇస్తున్నారు అంగన్వాడీలను సర్పంచులకు అప్పజెప్పి ప్రయత్నము ప్రభుత్వాలు చేస్తా ఉన్నాయి కనుక వెంటనే దానిని విరమించుకోవాలి హెల్త్ ఇన్సూరెన్స్ కార్డుల ఇవ్వాలి ఈ కార్యక్రమంలో సిఐటియు గ్రామ కమిటీల సమన్వయ కన్వీనర్ ప్రవీణ్ కుమార్, నాయకులు బాబురావు, ఆశ వర్కర్ తుల్జమ్మ, అమూర్తమ్మ, శీను, గ్రామపంచాయతీ అధ్యక్ష కార్యదర్శులు, వెంకయ్య విజేందర్, రైతులు అంజయ్య, రత్నయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కుబడిగా ఉపాధి హామీ సోషల్ ఆడిట్

### ఎస్ ఏ, డి ఆర్ పి, ఆఫీసర్ల నిర్లక్ష్యం ఎందుకు?

### గ్రామసభలో నిజాలు బయటపెట్టని డిఆర్పి.

### గ్రామసభ పూర్తి కాకముందే కూలీల నుండి సంతకాల సేకరణ.

### డిఆర్పీలపై సంబంధిత జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలి.

**కొండాపూర్ ప్రజా జ్యోతి** కొండాపూర్ మండలంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో సంవత్సరానికి ఒకసారి గ్రామలలో జరిగిన ఉపాధి హామీ పనులను తనిఖీ చేయడానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తారు. వీరిని వీ ఎస్ ఏ, డి ఆర్ పి, ఎస్ ఆర్ పి అధికారులను జిల్లా అధికారులు గ్రామాలకు పంపి గ్రామాల్లో ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు జరిగితే ఈ అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి జాబ్ కార్డు వివరాలు సేకరించి ఎన్ని రోజులు పనిచేశారు ఎక్కడ పనిచేశారు పనికి తగ్గ డబ్బులు వచ్చాయా లేదా అని పూర్తి వివరాలు తెలుసుకొని వారి దగ్గర ఉన్న రికార్డులో కూలీ సంతకాలు తీసుకుంటారు. దీనికి విరుద్ధంగా కొన్ని గ్రామాల్లో వీ ఎస్ ఏ, డి ఆర్ పి,ఎక్కడో చోట కూర్చొని కూర్చున్న చోటు వివరాలు సేకరిస్తున్నారు. పై అధికారులకు చూపించడానికి నామమాత్రంగా గ్రామంలో పూర్తిగా సర్వే చేయకుండా కొన్ని ఇండ్లకే మాత్రం వెళ్లి కూర్చున్న చోటే సర్వే పూర్తిచేసుకుని గ్రామసభలు నిర్వహించుకొని గ్రామ సభల్లో కూలీలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా వారి సమస్యలు నోట్ చేసుకోకుండా అంజాద 100 సమస్యలు ఉంటే అందులో 30 సమస్యలు రికార్డులో నమోదు చేసుకొని ఉపాధి హామీకులకు సరైన జవాబు చెప్పకుండా ఇండ్లలో జనాలు ఉండేటప్పుడు సర్వే చేయకుండా మధ్యాహ్నం అందరూ పనికి వెళ్లే టైం లో వెళ్లి వాళ్లకు తోచింది రికార్డులో రాసుకుంటున్నారు. అనంతరం గ్రామసభ ఏర్పాటు చేసి సర్పంచులతో సంతకాలు తీసుకొని వేరే గ్రామాల్లోకి వెళ్తున్నారు. ఈ నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై పై అధికారులతో పాటు జిల్లా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాలకు కూలీలు కోరుతున్నారు.






## సీఎం కప్ 3 కిలోమీటర్స్ రన్నింగ్ లో నేషనల్‌కు కావేరి రెండోసారి నేషనల్ పోటీలకు వెళ్తున్న ఆదివాసి యువతి

రామాయంపేట ప్రజా జ్యోతి ఫిబ్రవరి 12,,,, చదువుతోపాటు ఆటల్లో అందులో పరుగు పందాలు అద్భుతమైన ప్రతిభ కనబరుస్తున్న రామాయంపేట మున్సిపాలిటీలోని రామాయంపేట తండకు చెందిన బి కావేరి సన్నాఫ్ సౌమ్య నాయక్ పదవ సీనియర్ నేషనల్ డ్యూయల్ చాంపియన్షిప్ పోటీల్లో మెన్ అండ్ ఉమెన్ జనవరి 1 జరగనున్నవి కానీ అవి ఆపేయడం జరిగిందని కావేరి తండ్రి సౌమ్య నాయక్ తెలిపారు సంగారెడ్డి లో జరిగిన సీఎం కప్ సీనియర్ మూడు కిలోమీటర్ల కావేరి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుని జాతీయస్థాయికి ఎంపిక చేయబడ్డదని తెలిపారు దీనికి ఇంకా తేదీలు రాలేదు కానీ ఆమె ప్రతిభపట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు

## పూర్వంలో అమలులో ఉన్న కార్మిక చట్టాలను కొనసాగించాలి.

### నూతన లేబర్ కోడ్ల రద్దుకు ధర్నా..

### ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఎర్రోళ్ల రవి.

కొండాపూర్ ప్రజా జ్యోతి కార్మిక హక్కులను హరించే నాలుగు నూతన లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేసి, పూర్వంలో అమలులో ఉన్న 29 కేంద్ర కార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ గురువారం క్రౌన్ బీర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ముందు కార్మిక వర్గం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఎర్రోళ్ల రవి మాట్లాడుతూ.. నూతన లేబర్ కోడ్లు కార్మికుల ఉద్యోగ భద్రత, వేతన హక్కులు, ట్రేడ్ యూనియన్ స్వేచ్ఛలను బలహీనపరుస్తాయని ఆరోపించారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ కోడ్లను రద్దు చేసి 29 కేంద్ర కార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ పరమేష్, వైస్ ప్రెసిడెంట్ సుధీర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శివయ్య, ట్రెజరర్ శ్రీధర్, మల్లేశం, బి. రమేష్, లక్ష్మణ్ విష్ణు,అమృతమ్మ, నీరజ,ప్రభావతి,లలిత,పుష్పమ్మ నాయిని రమేష్ తదితరులు పాల్గొన్నారు. కార్మికులు పెద్ద ఎత్తున హాజరై సమ్మెను విజయవంతం చేశారు.



# సిఐటియు ఆధ్వర్యంలో మోడీ దిష్టి బొమ్మ దహనం

### కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక నాలుగు లేబర్ కోట్లను రద్దు చేయాలి



సిర్గాపూర్ ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో గురువారం నాడు శివాజీ కూడలిలో సిఐటియు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ నాయకులు కిందిదొడ్డి సతీష్ మాట్లాడుతూ....కార్మికులకు రక్షణగా ఉన్న 29 చట్టాలను రద్దు చేస్తూ పెట్టుబడిదారి వర్గాలకు అనుకూలంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజావ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్లను తీసుకొస్తుందని మండిపడ్డారు. ఉపాధి హామీ చట్టాన్ని నీరు కార్చడం కోసం మహాత్మా గాంధీ పేరును తొలగించి విబిజిరాంజీ చట్టాన్ని తీసుకొస్తుంది అన్నారు. రైతుల మెడలు వంచే విధంగా విద్యుత్ సవర్ణ బిల్లు 2025 తీసుకొచ్చి మోటార్లకు మీటర్లు బిగించి రైతులకు ఉరికంబాన్ని ఎక్కించే ప్రయత్నం చేస్తున్నాడని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ కార్మికులు, ఆశ, అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, పని భద్రత కల్పించాలన్నారు. కాబట్టి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పునరా ఆలోచించి కార్మిక, రైతు, ప్రజలకు అనుకూలంగా ఉన్న 29 చట్టాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా కార్మికులందరినీ ఏకం చేసి మోడీ మెడలు వంచే వచ్చేదాకా నిద్రపోమనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు, గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు తుకారం, లక్ష్మయ్య , కమిటీ సభ్యులు, సాయిలు, నరసింహులు, సాయిలు, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, ఆయలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు హాని చేసే నాలుగు లేబర్ కోట్లను రద్దుచేసి కార్మిక చట్టాలను రక్షణ కల్పించాలి

మునిపల్లి ఫిబ్రవరి 12 ప్రజాజ్యోతి: కార్మికులకు హాని చేసే నాలుగు లేబర్ కోట్లను రద్దుచేసి కార్మిక చట్టాలను రక్షణ కల్పించాలని, పాత పద్ధతిలోని ఉపాధిహామీ చట్టాన్ని కొనసాగించాలని, విత్తన సవరణ, విద్యుత్ సవరణ చట్టాలను రద్దు చేయాలని, రైతులకు కూలీలకు కార్మికులకు ప్రజలందరికీ రక్షణగా నిలిచే చట్టాలను కొనసాగించాలని కోరుతూ ఈరోజు దేశవ్యాప్తంగా సమ్మె సందర్భంగా మునిపల్లిలో సి ఐ టి యు,వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అంగన్వాడీ యూనియన్ ఆశ యూనియన్ , అందరూ కలిసి నిరసన ప్రదర్శన చేసి తాసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది.





# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌పై కఠిన ఆంక్షలు

**-తూప్రాన్‌లో భారీ భద్రతా ఏర్పాట్లు**

**-తూప్రాన్ సిఐ రంగా కృష్ణ**

తూప్రాన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 12: తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ శుక్రవారం నోబుల్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు తూప్రాన్ సీఐ రంగాకృష్ణ వెల్లడించారు. కౌంటింగ్ సందర్భంగా అభ్యర్థులు, ఏజెంట్లు మరియు పట్టణ ప్రజలు తప్పనిసరిగా పాటించాల్సిన కీలక సూచనలు జారీ చేశారు.

**పార్కింగ్‌పై స్పష్టమైన ఆదేశాలు..**

కౌంటింగ్ కేంద్రానికి వచ్చే వారు తమ వాహనాలను లింగారెడ్డిపేట్ బస్టాండ్ సమీపంలో (200 మీటర్ల దూరంలో) ఏర్పాటు చేసిన ప్రత్యేక పార్కింగ్ ప్రదేశంలో మాత్రమే నిలిపివేయాలి. రోడ్డు పక్కన వాహనాలు పార్క్ చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా వాహనాలు నిలిపివేయడం పూర్తిగా నిషేధం.



**200 మీటర్ల నిషేధిత పరిధి...**

కౌంటింగ్ కేంద్రం నుంచి 200 మీటర్ల పరిధిలోకి కేవలం అభ్యర్థులు,ఎన్నికల ఏజెంట్లు,కౌంటింగ్ ఏజెంట్లు మాత్రమే అనుమతి.ఈ పరిధిలో సెల్ ఫోన్లు పూర్తిగా నిషేధం. ఫోన్లు బయట భద్రపరచి మాత్రమే లోపలికి ప్రవేశం.



**ఎన్నికల ప్రవర్తనా నియమావళి కఠిన అమలు...**

కౌంటింగ్ అనంతరం గెలిచిన అభ్యర్థులు, ర్యాలీలు,రోడ్డు షోలు,బాణాసంచా,డీజే కార్యక్రమాలు,గుంపులుగా గుమికూడడం ఏవీ నిర్వహించరాదు.మైకులు, లౌడ్‌స్పీకర్లు, వాహన ర్యాలీలకు అనుమతి లేదు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు.

**సోషల్ మీడియాలో జాగ్రత్త...**

తప్పుడు ప్రచారం, ప్రేరేపించే పోస్టులు, ద్వేషపూరిత వ్యాఖ్యలు చేస్తే కేసులు నమోదు చేయబడతాయి. ప్రజలందరూ పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించి, కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా మరియు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని సీఐ రంగాకృష్ణ కోరారు.



## ఇంద్రజాల ప్రదర్శనలు పిల్లల ఏకాగ్రతను పెంచుతాయి

**కిష్టాపూర్ పాఠశాలలో ఇంద్రజాల ప్రదర్శన**

**ప్రధానోపాధ్యాయులు కె నర్సింలు**



తూప్రాన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 12 తూప్రాన్ మండలం కిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఇంద్రజాల (మ్యాజిక్) ప్రదర్శన విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రముఖ మేజీషియన్ శ్రీ కామేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంద్రజాల ప్రదర్శన విద్యార్థులను మంత్ర ముగ్ధులను చేసింది. ప్రదర్శన ప్రారంభం నుండి ముగింపు వరకు విద్యార్థులు ఆసక్తిగా గమనిస్తూ ప్రతి ట్రిక్ వెనుక ఉన్న లాజిక్ తెలుసుకునేందుకు ఉత్సాహం చూపించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ ఇంద్రజాలం అంటే కేవలం వినోదం మాత్రమే కాదు అది చేతివాటం, సైకాలజీ మరియు సాంకేతిక నైపుణ్యాల సమ్మేళనం. ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తూనే, మాయాజాలం వెనుక ఉన్న శాస్త్రీయ సూత్రాలను తెలియజేసే అద్భుత కళారూపం. మూఢనమ్మకాలపై అవగాహన కల్పిస్తూ, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే విధంగా కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. నర్సింలు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో తార్కిక శక్తిని పెంపొందించడమే కాకుండా, వారి అంతర్గత ఆలోచనలను వెలికి తీస్తాయని, వినోదంతో పాటు విజ్ఞానం అందించే వేదికగా ఇవి నిలుస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం కామేశ్వరరావు ని సన్మానించి పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ లో ఆర్వో ల పాత్ర కీలకం

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 12: మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో ఆర్వో లు, సూపర్వైజర్లు, అసిస్టెంట్ సూపర్వైజ ర్లు ,మైక్రో అబ్జర్వర్ల పాత్ర చాలా కీలకమని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్ ఎన్నికల అధికారులకు సూచించారు.

గురువారం వెస్లీ పాఠశాలలోని మున్సిపల్ ఎన్నికల స్ట్రాంగ్ రూమును, కౌంటింగ్ హాలును జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్ , డిఎస్పీ ప్రసన్నకుమా ర్,ఆర్డీవో రమాదేవితో కలిసి పరిశీలించారు. కౌంటింగ్ సిబ్బందికి పలు సూచనలు,సలహాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడు తూ స్ట్రాంగ్ రూమ్ కు పోలీస్ మూడంచెల భద్రత వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వివరించారు.



కౌంటింగ్ రోజు ఆర్వోలు, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు,ఉదయం 5:45 లోపల కౌంటింగ్ కేంద్రంలో ఉండాలన్నారు. కౌంటింగ్ హాలులో ఫోను అనుమతి లేదన్నారు. ఓట్ల లెక్కింపు రౌండ్ల వారీగా, టేబుల్ వారీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.కౌంటింగ్ కేంద్రం వద్ద కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,ఆర్వో లు, సూపర్వైజర్లు అసిస్టెంట్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# మున్సిపల్ కౌంటింగ్ కు అన్ని ఏర్పాటు పూర్తి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 12: మున్సిపల్ ఎన్నికల్ కౌంటింగ్ కు అన్ని ఏర్పాటు పూర్తి అయ్యాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.తూప్రాన్, నర్సాపూ ర్, రామాయంపేట మున్సిపల్ ఎన్నికల స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను ఆర్డీవో ,మున్సిపల్ కమిషనర్ లతో కలసి పరిశీలించారు.కౌంటింగ్ సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడు తూ.. ఎన్నికల సంఘం నియమాలను పాటించి మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ పక్రియ జరగాలన్నారు. కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ పూర్తి చేశామని,రేపు ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం అయితుందన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున శాంతి భద్రతకు భంగం కలుగకుండా చర్యకు చేపడుతున్నామన్నారు.



కౌంటింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయా చంద్రారెడ్డి, మెదక్ డైట్ కళాశాల ప్రిన్సిపల్ రాధకిషన్, తహశీల్దార్లు,మున్సిపల్ కమిషనర్ లు పాల్గొన్నారు.

# విద్యార్థుల నాయకత్వ వికాసానికి స్వయం పరిపాలన దినోత్సవం

## మండల విద్యాధికారి ఎన్.శంకర్

సదాశివపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 12: సదాశివపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూర్ లో గురువారం “స్వయం పరిపాలన దినోత్సవం”ను ఘనంగా నిర్వహించినట్లు మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులలో కలెక్టర్: జి.సంజన,ఆర్డీఓ: వి.ప్రవీణ్ కుమార్,డీఈవో: డి.ఫయాజ్,ఎంఈవో: పి.చంద్రశేఖర్,హెచ్ఎం: కె.వర్షిత,సబ్జెక్ట్ టీచర్లు మరియు ఇతర బాధ్యతలను స్వీకరించి ఒక రోజు పాఠశాల పరిపాలన నిర్వహించారు. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం, సమన్వయ నైపుణ్యాలు మరియు ప్రజాస్వామ్య విలువలు పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని, విద్యార్థులు



నిర్వహించిన కార్యక్రమంలో తాను మరియు టీచర్స్ మాట్లాడుతూ, “స్వయం పరిపాలన దినోత్సవం” విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో ఉపయోగకరమైందని, భవిష్యత్తులో విద్యార్థులు భావి భారత పౌరులుగా వివిధ రంగాలలో స్థిరపడి దేశ సేవ చేసి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మన గ్రామానికి మంచి గుర్తింపు తీసుకురావాలని తెలిపారు, ఈరోజు బోధన లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు, ఈకార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రామకోటయ్య,టీచర్స్, సిఆర్పి రాజేశ్వర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి తెలిపారు. ఆత్మకూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణ.


**కనబడుట లేదు**



**తలారి దేవనంద్**
వయస్సు 57 సం॥రాలు
గ్రా॥ మల్కాపూర్ చింతల్, యం.ఆర్.ఎఫ్. కాలనీ, సంగారెడ్డి
తేది: 09/02/2026 సోమవారం నుండి కనబడుటలేదు
ఆచూకీ తెలిపినవారికి 1లక్ష రూపాయలు బహుమతి ఇవ్వబడును
సంప్రదించవలసిన నెం॥
9440950931, 8096145482,
9963464112, 9618636674